**Eenadu, Hyderabad, Aug 28 2008**

# పోటాపోటీగా టాటా కన్సల్టెన్సీ క్విజ్

**సికింద్రాబాద్:** విద్యార్థులకు ఐటీరంగంపై అవగాహన పెంచడానికి టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ నిర్వహించిన 'హైదరాబాద్ ఎడిషన్ ఐటీ విజ్- 2008' క్విజ్ పోటీలు శనివారం వైవిధ్యంగా సాగాయి. సికింద్రాబాద్‌లోని హరిహరకళాభవన్‌లో పోటీని నిర్వహించారు. క్విజ్ మాస్టర్‌గా గిరి బాలసుబ్రహ్మణ్యం వ్యవహరించారు. దేశవ్యాప్తంగా 12 ప్రధాన నగరాల్లోని విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నగరానికి చెందిన 8 నుంచి 12 తరగతుల విద్యార్థులకు శనివారం పోటీలు జరిగాయి. ఆరు బృందాల మధ్య ఉత్కంఠగా పోటీలు సాగాయి. విజేతలుగా నిలిచిన చిరెక్ పబ్లిక్ స్కూలు విద్యార్థులు అపూర్వ త్యాగి, అర్జున్ జార్జ్ రాయ్‌లకు రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి ఎస్.కె.జోషి, టీసీఎస్ జీఎం వి.రాజన్న బహుమతులు అందజేశారు.